HICON SERIES

CLASS 2 TERM-1

# తెలుగు భారతి

## LESSON 6




































CLICK HERE TO ACTIVATE

**LESSON**
PART 2

# 6. పక్షాలు - తిథులు - నెలలు

ఒక పగలు, ఒక రాత్రి కలిస్తే ఒక రోజు అవుతుంది. రోజు అంటే 24 గంటల కాలం. వారానికి ఏడు రోజులు. నెలకు 30 రోజులు. నెలకు రెండు పక్షాలు, పక్షానికి 15 రోజులు. అవి శుక్ల పక్షం, కృష్ణపక్షం. ఒక్కొక్క పక్షానికి పదిహేను తిథులు ఉంటాయి.


| శుక్లపక్షం | తిథులు | కృష్ణపక్షం |
|---|---|---|
|  | 1. పాడ్యమి |  |
|  | 2. విదియ |  |
|  | 3. తదియ |  |
|  | 4 చవితి |  |
|  | 5. పంచమి |  |
|  | 6. షష్ఠి |  |
|  | 7. సప్తమి |  |
|  | 8. అష్టమి |  |
|  | 9. నవమి |  |
|  | 10. దశమి |  |
|  | 11. ఏకాదశి |  |
|  | 12. ద్వాదశి |  |

| | | |
|---|---|---|
|  | 13. త్రయోదశి |  |
|  | 14. చతుర్దశి |  |
|  | 15. పౌర్ణమి (లేక) అమావాస్య |  |

శుక్ల పక్షంలో చంద్రుడు క్రమ క్రమంగా పెరుగుతూ ఉంటాడు. పౌర్ణమి నాటికి చంద్రుడు నిండుగా కనిపిస్తాడు. శుక్ల పక్షాన్ని శుద్ధ పక్షం అని కూడా అంటారు. శుక్ల పక్షంలో చివరి తిథిని పౌర్ణమి అంటారు. కృష్ణ పక్షంలో చంద్రుడు క్రమ క్రమంగా తరుగుతూ ఉంటాడు. చివరకు అసలు కనిపించడు. ఆ రోజును అమావాస్య అంటారు. కృష్ణ పక్షాన్ని బహుళ పక్షం అని కూడా అంటారు. కృష్ణ పక్షంలో చివరి తిథిని అమావాస్య అని అంటారు.

తెలుగు నెలలు పన్నెండు. అవి చైత్రం మొదలుకొని ఫాల్గుణం వరకు ఉన్నాయి. రెండు పక్షాలు కలిస్తే నెల అవుతుంది. చైత్రమాసం మొదటి రోజును మనం ఉగాది లేదా తెలుగు సంవత్సరాదిగా జరుపుకొంటాం. ఆ రోజు ఉదయాన్నే ఉగాది పచ్చడి చేసుకొని తింటాం. పంచాంగ శ్రవణం వింటాం. ఇది తెలుగు వారి మొదటి పండుగ.

## తెలుగు నెలలు



## అభ్యాసము

**I. క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. రోజు అంటే .......................... గంటలకాలం.
2. పౌర్ణమి నాటికి .......................... నిండుగా కనిపిస్తాడు.
3. .......................... పక్షాలు కలిస్తే ఒక నెల అవుతుంది.

**II. ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. నెలకు ఎన్ని పక్షాలు ? అవి ఏవి ?
2. తిథులపేర్లు వ్రాయండి.
3. ఉగాది ఎప్పుడు వస్తుంది ?
4. తెలుగు నెలలపేర్లు వ్రాయండి.

**III. ఈ క్రింది పదాలను సరైన క్రమంగా కూర్చి వాక్యాన్ని రాయండి.**

ఉదా : చివరి తిథి – కృష్ణ పక్షం – అని అంటారు – అమావాస్య

కృష్ణపక్షంలో చివరి తిథిని అమావాస్య అని అంటారు.

1. ఉదయాన్నే – చేసుకొని – ఉగాది పచ్చడి – తింటాం
2. రోజులు – వారానికి – ఏడు